తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
16 ఫిబ్రవరి 2026

పేజీలు : 08



# హర హర మహాదేవ... శంభో శంకర..



- శివాలయాల్లో మార్మోగిన శివనామస్మరణ
- మిన్నంటిన భక్తి భావం...బారులు తీరిన భక్త జనం
- పూజలు నిర్వహించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- భక్తులకు తగిన ఏర్పాట్లు.. భద్రత పై శ్రద్ధ తీసుకున్న అధికారులు

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** ఓం హర హర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ.. అంటూ భక్తులు శివనామ స్మరణలో మునిగితేలారు. ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో గల శివాలయాల్లో శివరాత్రి మహోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆయా ఆలయాలకు వెళ్లి శివుడికి అభిషేకాలు చేయడం పూజలు చేయడం కనిపించింది. ప్రధానంగా వరంగల్ నగరంలోని వేయి స్తంభాల మిగతా 7లో..

# కమనీయం... రామలింగేశ్వర స్వామి కళ్యాణం

- వైభవంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం
- భారీగా తరలివచ్చిన భక్తులు

**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి15(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని రామప్ప దేవాలయం రామలింగేశ్వర స్వామి వారి కల్యాణం కమనీయంగా జరిగింది.ఆదివారం రోజున స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం నుంచి మంత్రి సీతక్క పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను అందజేశారు.

### సందడిగా రామప్ప ఆలయ పరిసరాలు....

స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి పలు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.భక్తుల కొంగుబంగారమైన స్వామి వారి కల్యాణాన్ని తిలకించి... వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు.ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.శివరాత్రి జాగరాల నేపథ్యంలో ఆలయ అధికారులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు. కన్నుల పండుగ గా స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపారు.

### భారీగా తరలివచ్చిన భక్తులు

ఈ శివరాత్రి వేడుకలో ఎన్నడూ లేనంత భక్తులు రామప్ప కు రావడం



జరిగింది.ఇసుక పోస్తే రాలనంత భక్తులు రావడం విశేషం.శివ నామస్మరణతో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలకు చూడడం కోసం మిగతా 7లో..





# యువత నీ దారి ఎటువైపు?

- సమాజంలో పెళ్లి గాని ప్రసాదులు
- కలగానే మిగులుతున్న పెండ్లి
- వధువు కోసం పడరాని పాట్లు
- ఆనాటి బృహత్యాలే దీనికి కారణం
- వరకట్నం వేధింపులు ఆడపిల్ల భారం

**కాటారం ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** తెలంగాణలో యువత పెండ్లి కలగానే మిగులుతుంది. దైవ సృష్టి యందు మానవునికి తోడు, ఉపాధి, గూడు అవసరం,ఇవన్నీ కూడా ఏదో విధంగా సృష్టిలో లభించేటివి, జీవన విధానంలో ఆడపిల్లలు మగ పిల్లలు ఈ సృష్టిలో సమానంగా జన్మించేవారు ఒకవేళ ఉంటే వన్ పర్సెంట్ తేడా ఉండేది. మారుతున్న రోజుల్లో కాలకమేపి వైద్యరంగంలో జరుగుతున్న మార్పులు టెక్నాలజీ వలన జన్మించే వ్యక్తి మగ ఆడ ముందే తెలుసుకోవడం జరుగుతుంది. దీనివలన ఆడపిల్ల పుడితే ఇంటికి భారం



అని ఎదుటి వారి దగ్గర చులకన అవుతామని, డబ్బు కట్నం పెట్టుబడులు ఇచ్చుకోవడం మళ్ళీ భయపడడం సహజంగా జరుగుతున్నవి. కుటుంబాల్లో విపరీతమైన గొడవలు పంచాయతీలు విడాకులు జరుగుతున్నవి. వీటిని దృష్టిలో ఉంచుకొని వచ్చిన టెక్నాలజీతో ముందే తీసివేయడం బృణ హత్యలు చేయడం జరుగుతున్నది. క్రమేపి ఆడపిల్ల సంఖ్య పూర్తిగా తగ్గుతూ వస్తున్నది. ప్రభుత్వం గుర్తించినప్పటికీ ఏమి చేయలేని ఉండిపోయింది. క్రమేపి వైద్యరంగంపై ఎన్ని ఇబ్బందులు గురిచేసిన తప్పిదాలు జరుగుతూ నష్టం జరుగుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లలను రక్షించండి, కాపాడండి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చినది. అయినా ఫలితం లేకుండా జరిగిన నష్టం జరిగిపోయినది. సుకన్య సమృద్ధి యోజన అనే పథకాన్ని తీసుకువచ్చి వడ్డీ రేటును 8.2 ఇచ్చినది. దాదాపు 1996 నుండి క్రమేపి ఆడపిల్లల సంఖ్య తగ్గుతూ వస్తూ ఈనాడు వెతికిన మగ పిల్లలకి సంబంధాలు దొరుకుతలేవు. దొరికిన తక్కువ శాతం ఆడపిల్లల విద్యను ఆస్తిని చూసి చేసుకుంటున్నారు.

### ఏ సామాజిక వర్గం కూడా ఇదే తంతు

తెలంగాణ ప్రజల్లో పట్టణాల్లో గ్రామాల్లో కూడా ఏ సామాజిక వర్గంలో కూడా సరిగా సంఖ్య ఆడపిల్లలు జన్మించడం లేదు ఇదే సమస్య కొనసాగు తుంది. ఈ పెళ్లి గాని ప్రసాదులు, గ్రామానికి 40 మంది నుంచి 50 మంది వరకు మిగిలి ఉన్నారు. వయసు 30 సంవత్సరాలు దాటుతున్న ఎంత తిరిగినా దొరకని పరిస్థితి ఒక అమ్మాయి ఉంటే వారింటికి పది మంది మగవారు వెళు తున్నారు. కట్నం దేవుడెరుగు అమ్మాయిని ఇస్తే సరిపోతుందని చెబుతూ ఎదురుగా కట్నం ఇస్తామని చెప్తున్నారు ఇది చూసి సమాజం ఈ యొక్క ఒక వింతగా భావిస్తున్నారు .దైవ సృష్టి ఆ రోజుల్లో ఒకరికి ఒక సంబంధం తప్పక దొరికింది. ఈ పరిస్థితిలో ఏమి చేయాలో దోచక యువత పెడమార్గం పోతు డ్రగ్స్ కు అలవాటు పడుతుంది. సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. నా జీవితం ఇంతేలే నేను ఉండి చేసేది ఏమీ లేదు .అనే భావన కలిగి మిగతా 7లో..



# కమనీయం.. శివ పార్వతుల కళ్యాణం...

- ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పాలకుర్తి, ఫిబ్రవరి 15(జనంసాక్షి) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి ప్రభుత్వం తరుపున స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు మేళ తాళాలతో తీసుకొచ్చారు. పండితులు తాటిపాముల నర్సింహమూర్తి శర్మ నేతృత్వంలో వేద మంత్రోచ్చరణల నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. 9 గంటలకు ప్రారంభం కాగా వేద మంత్రాల నడుమ కళ్యాణోత్సవం నేత్ర పర్వంగా సాగింది. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న 120 మంది మిగతా 7లో..

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15 ( జనం సాక్షి ):** మహాశివరాత్రి వేడుకలను గ్రామాల్లోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబిక సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక సుప్రభాత అభిషేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం భక్తులు ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం భ్రమరాంబ సిద్దేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పూజా కార్యక్రమాలు, శివపార్వతుల కళ్యాణ లీలా మహోత్సవం, లింగోద్భవ కాలంలో శ్రీ సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. దీంతో శ్రీ భ్రమరాంబిక సిద్దేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందడి వాతావరణం నెలకొంది.

# నేడే మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## చైర్మన్ సునీల్ కుమార్

## వైస్ చైర్మన్‌గా కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం నేడు సోమవారం రోజున ప్రమాణ శ్రీకారం చేయనున్నారు. ఇటీవల నిర్వహి ంచిన మున్సిపల్ ఎన్నికల్లో పరకాల మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థులు విజయం సాధించగా, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు సభ్యులు, బిజెపి ముగ్గురు సభ్యులు విజయం సాధించారు. అధికార పార్టీ మెజార్టీ సాధించగా పరకాల మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. పార్టీ వర్గాల అభిప్రాయం మేరకు ముందు నుంచి అనుకున్నట్లుగానే చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వైస్ చైర్మన్ గా కొ య్యడ శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. సామాజిక సమీకరణాల నేపథ్యంలో చైర్మన్ పదవి బీసీ, వైస్ చైర్మన్ ఎస్సీ వర్గానికి కేటాయించాలన్న ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకుని పార్టీ విస్తరణ కోసం పట్టణంలో విశేషంగా కృషి చేసిన కొయ్యడ శ్రీనివాస్ వైస్ చైర్మన్ పదవి వరించనున్నట్లు పార్టీ వర్గాల అంచనా. నేడు ప్రమాణ స్వీకార వేళా వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# శివరాత్రి ఉత్సవాలపై జిల్లా ఎస్పీ పరిశీలన



**కాళేశ్వరం , ఫిబ్రవరి 16 , ( జనం సాక్షి ).** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త పరిశీలించారు. ఉత్సవాల నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్న దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. అవసరమైన చోట్ల అదనపు సిబ్బందిని నియమించి పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

## సేవాలాల్ ఆలయంలో ఘనంగా ఉత్సవాలు

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బైక్ ర్యాలీ



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)** బంజారాల ఆరాధ్య దైవంగా కొలిచే సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ గోర్మిటి మలాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రంగశాయిపేట నాయుడు పెట్రోల్ పంపు వద్ద గల సేవాలాల్ మందిరంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ప్రత్యేకపూలు చేశారు. బంజారాల సాంప్రదాయాలతో హోమం, వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజార నాయకులు మాట్లాడుతూ త్వరలోనే సేవాలాల్ మందిరాన్ని పూర్తి స్థాయిలో నిర్మిస్తామని అందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. బంజారాల వేశదారణలతో చిన్నారులు, మహిళలు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అన్నదాన కర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు నుండి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడకల్లో నిర్వహణ కమిటీ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి తారాచంద్ నాయక్, కోశాధికారి మహేశ్వర్ నాయక్, రాము నాయక్, మల్సూర్ నాయక్, సీతారాం నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, హరిలాల్ నాయక్, వీరన్న నాయక్, బద్రు నాయక్, ప్రసాద్ నాయక్, హుస్సేన్ నాయక్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్, 43వ డివిజన్ అధ్యక్షుడు చింతా ప్రకాష్, మాడుగుల రాజ్ కుమార్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పర్వతగిరి గ్రామ ప్రజలకు సర్పంచ్ సూచన



**పర్వతగిరి ఫిబ్రవరి 14: (జనం సాక్షి)** పర్వతగిరి గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థ పదార్థాలు పడేస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ చీదురు శంకర్ హెచ్చరించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ,పాలుకమ్మ చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలు పడేసిన వారికి పదివేల రూపాయల జరిమానా విధించబడును, వారిని పట్టించిన వారికి 1000 రూపాయల రూపాయల నగదు బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై, కాల్వల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేస్తే వారికి జరిమానా విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను నిర్ణీత స్థలాల్లో మాత్రమే వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# ఎఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణి

## ఏఎంఆర్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

**మల్హర్,ఫిబ్రవరి15(జనంసాక్షి)** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కొయ్యూరు అటవీ ప్రాంతంలోని నైనా గుళ్లలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు పులిహోర, సిరా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పట్ల ఆలయ కమిటీ మరియు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ సుప్రవైజర్ బొబ్బిలి నరేష్,నారమల్ల నరేష్, నారమల్ల నవీన్, కోట మహేష్ పాల్గొన్నారు.

# శివనామస్మరణలతో మార్మోగిన వెయ్యి స్తంభాల ఆలయం



◆భక్తులతో కిక్కిరసి పోయిన ఆలయం ప్రహంగనం

◆ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు

**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కేంద్రంలో పురాతన నాటి నుండి ఒక ఘన చరిత్ర కలిగి ప్రముఖ ప్రసిద్ధ శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న వెయ్యి స్తంభాల ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని వేద పండితులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుచున్నది భక్తుల రాక తో ఆలయ ప్రాంగణం మొత్తం కిక్కిరిసిపోయింది. భక్తుల రాక గుర్తించిన అధికారులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది అదే విధంగా భక్తులకు ఆకర్షణీయంగా కలిగే విధంగా పలు కళా నృత్యాలు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. ఈ శివరాత్రి వేడుకలకు వేయి స్తంభాల ఆలయంలో వేద పండితులు శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు వేయి స్తంభాల ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం హర్షం వ్యక్తం చేస్తున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# గ్రామాల్లో మారుమ్రోగిన శివనామ స్మరణ

## రామాలయ కమిటీ చైర్మన్ కొమ్ము రెడ్డి సుధాకర్ రెడ్డి

**నెక్కొండ, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని గ్రామాలు భక్తి పరవశంతో మారుమ్రోగాయి. కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాల్లో భక్తులు శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలను పవిత్ర తీర్థక్షేత్రాలుగా మార్చారు. తెల్లవారుజామున 5 గంటల నుంచే "హర హర మహాదేవ శంభో శంకర" నినాదాలతో భక్తులు పూజా కార్యక్రమాలు ప్రారంభించి అర్ధరాత్రి వరకు కొనసాగించారు. మండలంలోని పనికర గ్రామంలో ఉన్న కాకతీయుల నిర్మాణ శైలిని ప్రతిబింబించే పురాతన శివాలయం పనికర లో భక్తులు స్వయంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే పనికర చంద్రుగొండ?గొల్లపల్లి గ్రామాల మధ్య వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గొల్లపల్లి యాదవులు సంప్రదాయబద్ధంగా పెద్ద పట్నం వేయడం విశేషంగా నిలిచింది. నిర్వహించారు. అలాగే నెక్కొండ పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం (బొడ్రాయి ప్రాంతం) నెక్కొండ లో ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శివనామ స్మరణతో గ్రామాలు మారుమ్రోగగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. మహాశివరాత్రి వేళ నెక్కొండ మండలం అంతా శివమయం అయ్యింది.

## కొడవటంచలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి పునఃప్రతిష్ఠ, బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**రేగొండ,ఫిబ్రవరి 15(జనం సాక్షి):**భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పునఃప్రతిష్ఠ కార్యక్రమ మహోత్సవం, బ్రహ్మోత్సవాలు(జాతర)కు సంబంధించిన వాల్ పోస్టర్(గోడ పత్రిక)ను ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువుగా నిలుస్తోం దన్నారు. పునఃప్రతిష్ఠ,బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేం దుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, దాతల సహకారం మరువలేనిదన్నారు. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారి తరుపున అన్నదానం కార్యక్రమాలు చేపడుతున్నామని, వారి సహకారం అభినందనీ యమన్నారు. ఈ ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొం దించడమే కాకుండా, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, గ్రామ సర్పంచ్ సిహెచ్.మొగిళి, ఉప సర్పంచ్ రాజేష్,మిల్లర్ రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్,రవీందర్ రావు,మాజీ చైర్మన్ బిక్షపతి, అర్చకులు,అధికారులు,నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



జవహర్ నగర్ లో వాలీబాల్ క్రీడలు ప్రారంభించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి15(జనం సాక్షి):-** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లిగ్ సీజన్ -1 క్రీడలను ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు.ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కాసేపు క్రీడకారులతో వాలీబాల్ ఆట ఆడారు. అనంతరం క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని,క్రీడలు శారీరక,మానసిక, ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలనికోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బాదం ప్రవీణ్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హాతీష్,మనోజ్,బాస్కర్, రవి కుమార్,కార్తీక్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సవాలలో మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు



**కాళేశ్వరం , ఫిబ్రవరి 16 , ( జనం సాక్షి ).** మహాశివరాత్రి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నడవలేని స్థితిలో ఉన్న ఓ భక్తుడు ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంలో మండల కాంగ్రెస్ నాయకులు లేతకారి రాజబాబు, కాట్రేవుల నవీన్ యాదవ్ లు మానవత్వం చాటుకున్నారు.ఆ భక్తుడి పరిస్థితిని గమనించిన వారు వెంటనే వీల్ చైర్ ఏర్పాటు చేసి, స్వయంగా సహాయం చేస్తూ ఆలయంలో స్వామివారి దర్శనం జరిగేలా సేవలు అందించారు. భక్తుడికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ప్రాంగణంలో తీసుకెళ్లి దర్శనం చేయించారు.వారి సేవాభావాన్ని అక్కడున్న భక్తులు అభినందించారు. మానవత్వం చాటిన ఈ నాయకులను పలువురు ప్రశంసించారు. మహాశివరాత్రి పర్వదినంలో చేసిన ఈ సేవా కార్యక్రమం అందరి హృదయాలను హత్తుకుంది.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)** :బాలాజీ బంజారా కాలనీ గుండ్ల సింగారం సేవాలాల్ ప్రాంగణం లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా పెద్దలు, నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు బంజారా సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఈ సందర్భంగా నాయకులు రవి నాయక్ రాజు నాయక్, జవహర్లాల్, లాలూ నాయక్, వీ ఎన్ నాయక్, జవహర్లాల్, రమేష్, మాట్లాడుతూ, మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని తెలిపారు. సేవ, త్యాగం, నీతి, నిజాయితీ వంటి విలువలను సమాజానికి బోధించిన మహనుభావుడు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడు, ఆధ్యాత్మిక దిక్సూచి అని కొనియాడారు.సేవాలాల్ మహారాజ్ సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేశారని, ఆయన బోధనలు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ కి ఘన నివాళులు అర్పిస్తూ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, బంజారా బంధుమిత్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్, గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, సేవాలాల్ పూజారి బానోతు శాంతి లాలు నాయక్, నునావత్ జయంతి జవహర్లాల్ నాయక్, పోరిక రమేష్ నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, నునావత్ మానస రవి, బోడ రాజేందర్, హరిలాల్ నాయక్, పులి రాజు, ప్రతాప్, దేవ్ సింగ్, వెంకటియా, రమేష్ నాయక్, కిషన్ నాయక్, పోరిక వనిత రవినాథ్, భూక్య మౌనిక మురళి, ఈర్య నాయక్, బానోతు చుక్కమ్మ నాయక్, జయంతి, రమా, మాన్సింగ్ నాయక్, నాయకులు గ్రామ ప్రజలు సేవాలాల్ జయంతిలో పాల్గొని విజయవంతం చేశారు



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## మార్మోగిన భక్తుల శివనామ స్మరణ



**మల్హార్, ఫిబ్రవరి 15(జనం సాక్షి)**మండలం లోని తాడి చర్ల,పెద్ద తూండ్ల,నైనా గుళ్ళ లో శివ పార్వ తుల కల్యాణ మహోత్సవము వైభ వంగా జరిగింది .నాచారం లో మల్లికార్జున స్వామి వారికీ వైభవం గా కళ్యాణ మహోత్సవం జరిపించారు. తాడిచర్లకు సరిహద్దుల్లో ఉన్న కాకతీ యుల నాటి శ్రీ చంద్రవెల్లి విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని ఆలయ కమిటీ సభ్యులు ఇందారపు లక్ష్మి,చిలుక రాధిక ల ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కన్నుల పండుగగా వైభవంగా జరిగింది.మల్హార్, ముత్తారం,పెద్దపల్లి, మంథని, గోదావరిఖని తదితర గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. క్రి.శ.1300 శతాబ్దంలో నిర్మాణమైన పురాతనమైన శ్రీ చంద్రవెల్లి విశ్వేశ్వర స్వామి శివాలయంలో అభిషేకంపుష్పాలంకరణ,మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు చింతల కుమార్ యాదవ్,ముడుతనపల్లి ప్రభాకర్,చొప్పరి రాజయ్య దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య



**బచ్చన్నపేట ఫిబ్రవరి 15 ( జనం సాక్షి):** వచ్చే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ( సిద్దులగుట్ట) శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో 85% శాతం గెలిచామని అదే హుషారుతో వచ్చే ఎన్నికలలో వందకు వందశాతం ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలు గెలుచుకోవాలని అందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జిల్లా సందీప్. గుర్రపు బాలరాజు. దేవరకొండ రమేష్. దిడ్డిగా రమేష్. చెరుకూరి శ్రీనివాస్. గంగరబోయిన మహేందర్. సందెల రాము.జంగిటి సిద్ధులు. దాచేపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ విప్‌గా సౌదరపల్లి సంపత్ రాజ్



**స్టేషన్ ఘన్ పూర్,ఫిబ్రవరి 14 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ విప్ గా సౌదరపల్లి సంపత్ రాజ్ ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబందించి కాంగ్రెస్ పార్టీ విప్ గా 9వ వార్డు కౌన్సిలర్ సౌదరపల్లి సంపత్ రాజ్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రకటించారు. ఈ సందర్భంగా హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో సంపత్ రాజ్ ని విప్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న టీఎన్జీవోస్ నాయకులు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** నెక్కొండ మండలం పెద్ద కోర్పోలు గ్రామంలో ఉన్న ఆలయ నిర్మాణ దాత రామానుజం జగదీశ్వర్ ఆధ్వర్యంలో శ్రీకాశి విశ్వేశ్వర స్వామి దేవాలయం ను దర్శించుకున్న టియన్జీఓస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలకుర్తి సదానందం సిటీ యూనిట్ అధ్యక్షులు శంకేషి రాజేశ్, ఉపాధ్యక్షులు రజినీకాంత్ వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వచనం తీసుకున్నారు.స్వామి వారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు, సుఖ సంతోషాలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని, పాడి, పంట పండించి, రైతులు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బిక్షమాచార్యులు,శ్రీనివాసాచార్యులు, పోరండ్ల రామచందర్, గంట అజయ్, బోడుపెల్లి, యాదగిరి, అంబాల రామ్ గోపాల్,నర్సింగోజు వెంకటేశ్వర్లు, అరవింద్,నాగకౌషిక్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర క్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### భక్తుల రద్దీతో కళకళలాడిన గోదావరి తీరం







**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే వేలాది మంది భక్తులు క్షేత్రానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, హరహర మహాదేవ శంభో శంకర నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. అనంతరం గర్భగుడిలోని ద్విలింగాలైన శ్రీ కాళేశ్వర, ముక్తేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పాలు, గోదావరి జలం, పుష్పాలతో మహాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రోజంతా ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. గోదావరి తీరం భక్తుల రాకపోకలతో కళకళలాడింది. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. క్యూ లైన్ల ద్వారా శాంతియుతంగా భక్తులు స్వామివారిని దర్శించు కొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకు న్నారు. కొందరు రాత్రి జాగరణ చేసి భజనలు, శివనామ స్మరణతో పర్వదినాన్ని ఆచరించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తాగునీరు, ప్రసాద పంపిణీ, వైద్య శిబిరం, పారిశుద్ధ్య చర్యలు, భద్రతా ఏర్పాట్లు చేప ట్టారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వాలం టీర్లు, సిబ్బంది భక్తులను క్రమబద్ధంగా దర్శనానికి పంపించారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగిన ఈ ఉత్సవాలు భక్తుల ఆధ్యాత్మికోత్సాహాన్ని రెట్టింపు చేశాయి. భక్తుల నినాదాలతో, దీపాల కాంతులతో, వేద ఘోషలతో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. శివశక్తుల పూనకాలతో , లక్ష్మీ దేవరలతో భక్తులు ఆలయంలో సందడి చేశారు. స్థానిక సర్పంచ్ మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ సుధీర్ , ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్ , కాటారం డీఎస్పీ సూర్య నారాయణలు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ , భక్తులర దీని పర్యవేక్షిస్తూ అందుకు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి ఎస్పీ సాయి సంకీర్త్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని బాపునగర్ గ్రామంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బంజారాల ఆరాధ్య దైవం, గిరిజనుల ఆధ్యాత్మిక మార్గదర్శి సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు స్వామి నాయక్, భాదావత్ మేఘ్య నాయక్, సేవాలాల్ యువసేన మండల అధ్యక్షులు బాధావత్ భాస్కర్, భాదావత్ రాజు, బానోతు దేవేందర్, కొర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సారంగాపూర్, (జనంసాక్షి):** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ జాతికి మార్గంచూపిన మహనీయుడని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కొనియాడారు సంత్ సేవాలాల్287 జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని దేవి నగర్ తండాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి లు సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి క్రీడాకారులకు అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, పిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి,,దశరథ్ రాజేశ్వర్, పాకాల రామచందర్,బొల్లోజి నర్సయ్య,కోనేరు భూమన్న,సాయన్న, దిలీప్, మాధవరావు,రాజేశ్వర్, ప్రకాష్ నాయక్,కైలాష్,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి

- గోవిందమాంబల వివాహ మహోత్సవం



**నడికూడ, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** నడికూడ మండల కేంద్రంలో ఆదివారం రోజున విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం వద్ద వేద పండితులు కడి వెండి ప్రశాంతాచార్యులు, బండ్లోజు రమేషాచార్యులు వేద మంత్రోచ్ఛరాల నడుమ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం కనుల విందుగా వైభవంగా జరిగింది.మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి ల చేతుల మీదుగా అమ్మవారికి, స్వామి వారికి నూతన వస్త్ర అలంకరణ, వివాహము జరిపించడం జరిగింది. అనంతరం స్వామివారిని రథం పై గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో పాల కాయలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే మహా శివరాత్రి రోజునే బ్రహ్మం గారి కళ్యాణం రావడంతో హరి, శివ నామస్మరణతో ఆలయాలు కళకళలాడాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు, మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ళపెల్లి యుగంధర్ లు హాజరయ్యారు. కుల సంఘం నాయకులు,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, సంఘ సభ్యులు కడివెండి రంగయ్య చారి, కృష్ణమూర్తి చారి, బిక్షపతి చారి, సత్యం చారి, శ్రీనివాస చారి, వెంకటేష్ చారి, రాజు చారి, కృష్ణాది సాంబయ్య చారి, రమేష్ చారి, ఎలకంటి ప్రభాకర్ చారి, రమేష్ చారి, అఖిల్ చారి, కనుగు ల రవీందర్ చారి, బండ్ల రమణా చారి లు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివార్ల వివాహ వేడుకను కనులారా వీక్షించారు.

## కొడవటంచ ఆలయ చైర్మన్ గా నాయినేని సంపత్ రావు



**రేగొండ, (జనంసాక్షి):** మండలంలోని సుప్రసిద్ధ దేవాలయం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్‌గా నాయినేని సంపత్ రావు నియామకం అయినట్లు ఆలయ కార్యనిర్వహక అధికారి మహేష్ తెలిపారు.కోటవటంచ వ్యాస్తవ్యుడైన సంపత్ రావు ఎన్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత గా ప్రజల్లో గుర్తింపు పొందారు.పలుమార్లు ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలకు తన తోడ్పాటును అందించినప్పటికీ ఆలయ పునః ప్రతిష్ట సమయంలో చైర్మన్ పదవి దక్కడంతో మరింత సేవ చేసే భాగ్యం కలిగిందని సంపత్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మండలంలోని రామన్న గూడెం గ్రామ శివాలయం లో శివరాత్రి సందర్భంగా భక్తులతో రద్దీగా మారింది. భక్తులు తెల్లవారుజాము నుండి గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారికి ఓం నమః శివాయ నామ స్వరముతో దేవాలయాలు మారు మోగాయి. గ్రామ ప్రజలు భక్తులు గ్రామంలోని పాడి పంట పశువుతో సురభిక్షంగా ఉండాలని, పిల్లాపాపలతో చల్లంగా చూడాలని స్వామివారిని వేడుకొని మొక్కులు సమర్పించుకొని అభిషేకాలు, తీర్థప్రసాదాలు, స్వీకరించారు. అనంతరం ఏటూరు నాగారం సెకండ్ ఎస్సై రచిత్ర మేడం ఆమె వెంట కానిస్టేబుల్ గోపి, స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట (జనంసాక్షి):** గోవిందరావుపేట.మండలం పసర గ్రామంలో ఆదివారం నాడు ఎల్.హెచ్.పి.ఎస్.బంజారా రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ భూక్య సుమలత సక్రు నాయక్ ఇంటి వద్ద బంజారా కుల పెద్దలతో సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టేస్ట జిల్లా అధ్యక్షులు భుక్య సక్రు నాయక్ మాట్లాడుతూ ఆదర్శ ప్రాయుడు సేవలాల్ మహారాజ్ అతను చేసిన సేవా మార్గంలో నడవాలి అన్నారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలు పెంపొందించి నీతి నిజాయితీ గా ఉండాలని అన్నారు.అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ మండల్ అధ్యక్షుడు లకవత్ నర్సింహ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ జయంతి కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులు ఒక్క జిల్లా కేంద్రంలోలోనే పరిమితం కాకుండా మండలాలుగా విభజించి ఇవ్వాలన్నారు.ప్రతి బంజారా తండాల్లో సేవలాల్ జయంతి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పసర సర్పంచ్ భూక్య సుమలత,గోవిందరావు పేట సర్పంచ్ జోగా నాయక్,బద్రమ్మ,పిరమ్మ,మున్నా నాయక్,రఘురామ్ నాయక్, దేవానాయక్,బాబురావు నాయక్ ,రవి నాయక్,శెట్యా నాయక్,హంజీ నాయక్,మొదలగు వారు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు





**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మహాశివరాత్రి సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి. మహాశివరాత్రిని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి గోదావరి నది ఒడ్డున ఉన్న గౌతమేశ్వర స్వామి ఆలయంలో దేవుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు ఆచరించి , శివునికి భక్తులు పాలతో అభిషేకం చేశారు. మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ స్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు ఆచరించి పాలతో అభిషేకం చేశారు .జిల్లాలోని వేలాల గట్టు మల్లన్న జాతర, అలాగే బుగ్గగట్టు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణలతో భక్తుల తాకిడి తో ఆలయాల్లో సందడి నెలకొంది .

**గోదావరి తీరంలో స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలు**

మహాశివరాత్రి సందర్భంగా మంచిర్యాల గోదావరి తీరానికి మంచిర్యాల పట్టణం నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తల్లి వచ్చి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి పూజలు చేశారు భక్తులకు ఈ సందర్భంగా స్నానానికి విచ్చేసిన భక్తులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు రకరకాల సౌకర్యాలు అందించారు. మంచిర్యాల ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉప్మా అల్పాహారం అందజేశారు. గత 33 సంవత్సరాలుగా గోదావరి తీరంలో ఆర్యవైశ్య సేవాసమితి ఆధ్వర్యంలో వైశ్యులు ఉప్మా అందజేయడం జరుగుతుంది అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంచినీరు, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందజేశారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో సిరా పూరి అల్పాహారం అందజేశారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి దంపతులు



**పరకాల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** పరకాల డివిజన్ వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు ఆదివారం రోజున వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ఆలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో ప్రధాన అర్చకుడు కోమల్ల సంపత్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం, కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కుంకుమేశ్వరాలయంలోని మహాశివరాత్రి వేడుకల్లో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు పాల్గొని శివునికి అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**మొగుళ్ళ పల్లి ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మనందరి జీవితంలో శివుడి ఆశీస్సులు ఉండి..మనలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ శ్రీ సాంబశివ సామూహిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. భక్తి, నిష్ఠ, ధర్మపాలనతో జీవిస్తూ..సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సౌఖ్యాలు విరాజిల్లాలని ఆకాంక్షించారు. మహాదేవుని ఆశీస్సులతో మనమందరం అభివృద్ధి పథంలో మరింత పురోగమించాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో కళకళలా డాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమ్మ దేవాలయాలను అభివృద్ధి చేస్తూ..ప్రజలలో ఆధ్యాత్మికతను నింపేందుకు విశేష కృషి చేస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**పెద్దవంగర ఫిబ్రవరి 15(జనంసాక్షి)** మహా శివరాత్రి వేడుకలు శివ భక్తులకు అత్యంత పవిత్రమైన పండుగ. మహా శివరాత్రి ఆదివారం మండల వ్యాప్తంగా మండల కేంద్రంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయం లో భక్తులతో కిటకిటలాడింది భక్తులు ఉదయాన్నే లేచి భక్తులు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తూ శివనామస్మరణలో భక్తి శ్రద్ధతో భగవంతున్ని వేడుకుంటారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

**మంగపేట (జనంసాక్షి):** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం బోడ ముత్తయ్య, గౌరమ్మల జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం ఈ టోర్నమెంట్ ముగింపు కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు క్రికెట్ టోర్నీలో గెలుపొందిన టీం సభ్యులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ క్రికెట్ టోర్నీలో మొదటి విజేతగా నిలిచిన తిమ్మంపేట టీం సభ్యులకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన చెరుపల్లి టీం సభ్యులకు 2 వేల రూపాయలు అలాగే క్రికెట్ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరచిన పెద్దారపు గణేష్ కు 500 రూపాయల నగదును అందజేశారు. అనంతరం చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడలను క్రీడాస్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని వారు అన్నారు. యువతలో క్రీడల వలన స్నేహపూర్వక బంధాలు ఏర్పడతాయని అలాగే మానసిక ఉల్లాసానికి ఎంతో గానో దోహదపడతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నపెల్లి రాంబాబు, గ్రామ సీనియర్ నాయకులు బసారికారీ హరికృష్ణ, నాగార్జున,, మైపలాలయ్య, బోడ బొర్రయ్య, బొంబోతుల మురళి పాల్గొన్నారు.



## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

- ప్రభుత్వం సేవాలాల్ ఆలయ నిర్మాణాలు చేపట్టాలి
- మాజీ జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**మంగపేట ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మండలంలోని కమలాపురం గ్రామంలో బంజార నాయకులు ప్రజలు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కమలాపురం గ్రామంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలకు ములుగు జిల్లా గ్రంథాలయాల సంస్థల మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా, త్యాగం, నీతి, నిజాయితి అనే విలువలను సమాజానికి భోదించిన మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. శిసేవాలాల్ చూపిన మార్గంలో యువత పయనించి విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. బంజార సమాజానికి సేవాలాల్ మార్గ దర్శకుడు, దిక్సూచీ అయిన సేవాలాల్ మహరాజు ప్రతి బంజార తండాలో గుడి నిర్మించాలని దీనికి ప్రభుత్వం సహకరించాలనీ గోవింద్ నాయక్ డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో బంజార నాయకులు గుగులోతు రాజు నాయక్, జ్ఞావత్, రాజు, ఇంగ్రీ నాయక్, పోరిక సమ్మయ్య, అజ్మీర రాజు, బాదావత్ శ్రీహరి, భూక్య రవి, భూక్య సంపత్ కుమార్, భూక్య నాయక్, గూగులోత్ సమ్మక్క, గుగులోతు తిరుపతమ్మ, భూక్య రవి, అజ్మీర నరసయ్య, తుక్కని శ్రీనివాస్, గూడూరు సత్యం, యలవర్తి శ్రీనివాసరావు, లకావత్ చందూలాల్, పగడాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాదారపు ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాధారపు ప్రతాప్ రెడ్డి ఆదివారం పరామర్శిం చారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన శ్రీరామోజు ఉపేంద్ర చారి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఈ విషయాన్ని తెలుసు కున్న కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాదారపు ప్రతాప్ రెడ్డి అతని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీను, కుండె కుమారస్వామి, గట్ల కుమార్, ఎనగందుల మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

## కదిలే పాపేశ్వర ఆలయంలో మొక్కులు



**సారంగాపూర్, (జనంసాక్షి):** శివరాత్రి పండుగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కదిలే పాపేశ్వర ఆలయంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఆలూరు గ్రామ మాజీ ఎంపిటిసి తోట భోజన్న ఆదివారం కదిలి పరమేశ్వర ఆలయాన్ని దంపతులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఆలయం చాలా పురాతన మైనది మహిమాన్విత మైనది అన్నారు.

## కుంకుమేశ్వర ఆలయానికి రథం బహుకరణ



**పరకాల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మోతే కోమల కోటిలింగం దంపతులు రథం బహుకరించారు. ఆదివారం రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రథాన్ని బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

# హర హర మహాదేవ శంభో శంకర



- శివనామ స్మరణతో మారుమోగు తున్న దేవాలయాలు
- పంచలింగాల శివాలయంలో విశేష అభిషేకాలు

**ఆత్మకూర్, (జనంసాక్షి):** కాకతీయుల రాజుల నుండి నేటి వరకు పూజలు అందుకుంటున్న పంచలింగాల శివాలయములో వేద పండితుల పర్యవేక్షణలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో 1000 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత పునర్నిర్మాణం చేసిన పంచలింగాల శివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా, హైదరాబాదు నుండి భక్తులు వచ్చి ప్రత్యేక పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించి తన్మయం చెందారు. పురాతన దేవాలయం కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో కోరిక కొలిచే కోరికలు నెరవేరుతున్నాయి. భక్తులు ఎంతో ప్రగాఢ విశ్వాసముతో తరలివస్తు విశేష పూజలు నిర్వహిస్తూ ఇక్కడనే జాగారం అనంతరం సోమవారం ఉదయం అభిషేకం చేసుకున్న తర్వాతనే హైదరాబాదుకు వెళ్తామని భక్తులు తెలిపారు. దేవాలయ నిర్మాణానికి భక్తిశ్రద్ధలతో విరాళాలు ఇచ్చిన దాతలు కుటుంబ సమేతంగా తరలివచ్చి అభిషేకాలు నిర్వహించి శివపార్వతుల అనుగ్ర హానికి పాత్రులు అవుతున్నారు. ఐదు గర్భగుళ్లలో కొలువుదీరిన శివుడికి, గణపతికి, సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామికి, పార్వతీమాతకు, నాగేంద్ర స్వామికి, తో పాటు నవగ్రహాలకు కూడా భక్తులు విశేష పూజలను నిర్వహిస్తున్నారు. పంచలింగాల శివాలయములో ఆత్మకూరు సర్పంచి దంపతులు పర్వతగిరి మహేశ్వరి రాజు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దర్శనానికి వచ్చే భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సకల సౌకర్యాలను కల్పిస్తుంది. మండలంలోని కటాక్షపురం త్రికుటాలయములో వేద పండితుల పర్యవేక్షణలో భక్తులతో సర్పంచి షబీనా గపూర్ దంపతులు పూజలు నిర్వహించారు. అక్కంపేటలోని శివాలయములో ముద్ధం సాంబయ్య దంపతులు గ్రామస్తులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో హరహర మహాదేవ శంభో శంకర శివ శివ శంకర శంభో శంకర హరహర మహాదేవ అంటూ నామస్మరణతో దేవాలయాలు మారుమోగుతున్నాయి.

## విద్య పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా సమావేశం



**గోవిందరావుపేట (జనంసాక్షి):** గోవిందరావుపేట మండలం చల్వాయి జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా సమావేశం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజ్ అధ్యక్షతన తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ జేఏసీ ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మేధావులను వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ వాస్తవం చెప్పాలంటే విద్య కాషాయ కరణ ప్రైవేటీకరణ అయింది అని ముంజల అన్నారు.విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్రీయ విద్యా విధానం అమలు కావడం లేదని మూఢనమ్మకాలు పాఠ్యాంశంలో చేర్పిస్తున్నారని ఇదంతా చాలా బాధాకరమైన విషయమని అన్నారు. అందుకే మేధావులు వివిధ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రాష్ట్ర నాయకత్వం తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్య రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉద్యమకారులపై మేధావుల పై ఉన్నదని ముంజాల బిక్షపతి గౌడ్ సామాజిక ఉద్యమకారుడు ఈరోజు జరిగిన మేధావుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామా స్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని శైవ క్షేత్రాల్లో శివనామ స్మరణ మారుమోగింది. కన్నాల అటవీ ప్రాంతంలోని బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులు దేవాలయాన్ని చేరుకున్నారు. దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో క్యూలో కనిపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జాతరలో పాల్గొని గర్భగుడిలో శివుడికి పాలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు దేవాలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక అర్చనలు చేసి తీర్చ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేమ్యాలు టెంట్లు వేశారు. దర్శనం కోసం భక్తుల సౌకర్యం భారీకేడ్లను ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ దేవాలయం వద్దనే తిష్ట వేసి బందోబస్తును పర్యవేక్షించారు. దేవాలయం ఆవరణలోనే అత్యవసర సేవలను అందుబాటులో ఉంచారు. జాతరకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. పాత బస్టాండ్ నుంచి బుగ్గ దేవాలయానికి రవాణా సౌకర్యంతో భక్తులు సౌకర్యంగా మహాశివరాత్రి వేడుకలకు వెళ్లారు. స్వచ్ఛంద సంస్థలు, భక్తులకు మజ్జిగ, పానీయాలు ఉచితంగా అందజేశారు. ఇది ఇలా ఉండగా మహా శివరాత్రి వేడుకలు శివాలయంలో ఘనంగా జరిగాయి. బంగ్లా ఏరియా వద్ద ఉన్న శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. భక్తులు ముఖ్యంగా మహిళలు శివాలయం వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులతో శైవ క్షేత్రం సందడిగా మారింది. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్



కన్వీనర్ నాతరి స్వామి, సర్పంచ్ నాతరి లక్ష్మి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి మహాశివరాత్రి జాతరలో పాల్గొన్నారు. నెన్నెల మండల కేంద్రంలోని గంగాధర దేవాలయంలో, కోణంపేట జంగాల్ పేట గ్రామాల మధ్య అడవిలోని గుడి కుశ్నపల్లి గ్రామంలోని పురాతన శివాలయంలో, మైలారం గ్రామంలో శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్దలతో జరుపుకు న్నారు. గుడి చింతల మల్లన్న ఆలయం వద్ద పట్నాలు వేశారు. గంగాధర దేవాలయంలో శివపార్వతులకు కళ్యాణమహోత్సవం నిర్వహించారు.

## శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

### శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



**ఆత్మకూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచి గుండాల క్రాంతి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో పూజా కార్యక్రమం నిర్వహించి శివలింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని గ్రామ అభివృద్ధి చెందాలని శివుని వేడుకున్నట్లు సర్పంచి గుండాల క్రాంతి తెలిపారు. దీనితోపాటు పలు గ్రామాల్లో శివాలయాల్లో ఉదయం నుండి భక్తుల తాకిడి మొదలైంది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆత్మకూర్, నీరుకుళ్ళ ,పెద్దా పూర్ పెంచికలపేట ,నాగయ్య పల్లి గ్రామాల్లో శివనామస్మరణ మారుమోగు తున్న ది భక్తులు ఉదయం 7 గంటల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఓం నమ.శివాయ అంటూ దేవాలయాల్లో శివలింగాలకు అభిషేకం చేసి దర్శించుకున్నారు. మహిళలు ఎక్కువగా జాగారణ ఉపవాసలు ఉన్నామంటూ పెద్ద ఎత్తున పాల్గొని శివలింగానికి అభిషేకం కోరికలను తీర్చాలని కోరుకుంటున్నామని పలువురు భక్తులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా సరస్వతి హారతి , తెప్పోత్సవం



**కాళేశ్వరం , (జనంసాక్షి):** యశంకర్ భూపాల పల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం సరస్వతి ఘాటు వద్ద సరస్వతి నదిహారతి నిర్వహించి అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను తిప్పలు నదిలో ఊరేగించారు. ఈ తెప్పోత్సవం దాదాపు గంట సేపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివ రాత్రి రోజున... నమో శంకర సిడి ఆవిష్కరణ



**సారంగాపూర్,ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలం యాకర్పల్లి గ్రామంలోని బసవేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా బోరిగామ గ్రామానికి చెందిన కొండూరు పోతన్న రచించిన నమో శంకర సిడిని సారంగాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండూ రు పోతన్న రచించిన పాట చాలా చక్కగా ఉందని అధ్యంతం శంకరుని యొక్క గుణగణాలను వర్ణిస్తూ భక్తులను ఆకట్టుకొని విధంగా రచించారని పేర్కొన్నారు. లిరిక్ రైటర్ కొండూరు పోతన్న మాట్లాడుతూ తాను సునో యాప్ ద్వారా తాను రచించిన లిరిక్స్ తో చక్కని మ్యూజిక్ గాత్రంతో శివుడిపై భక్తిపాటను శివరాత్రి సందర్భంగా ఆవిష్కరించడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బోరిగాం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు చిన్నోళ్ల రాజకుమార్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నారాయణ, అరవింద్ ప్రసాద్ ఆలయ పూజారి అభి తదితరులు పాల్గొన్నారు. పోతన్నను అభినందించారు.

## నైనా గుళ్లలో వైభవంగా శివ కళ్యాణం

**మాజీ పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య**



**మల్హర్ ఫిబ్రవరి 15(జనంసాక్షి):** మండల కేంద్ర పరిది లోని కొయ్యూరు గ్రామ పరదిలోని కొయ్యూరు అటవీ ప్రాంతంలో ని నైనా గుళ్ల లో అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణమహోత్సవం మాజీ పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికీ మొక్కలు చెల్లించుకొన్నారు. భక్తులకు ఎఏమ్మారు వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ ఆదేశాల మేరకు పులిహోర, సిరా పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, ఏఎం ఆర్ సి ఎస్ ఆర్ సూపర్ వైజర్ బొబ్బిలి నరేష్, నార మల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు..





- పులకించిన భక్తజనం
- జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ
- హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. పల్లె నుంచి పట్నం దాకా ఉన్న ప్రతి శైవక్షేత్రం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, 'హర హర మహాదేవ' అంటూ ముక్కంటిని దర్శించుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయానికి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు తరలివచ్చారు. గోదావరి, ప్రాణహిత నదుల సంగమ తీరంలో స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మిలతో పాటు మరికొంత మంది అధికారులు కుటుంబ సమేతంగా వెళ్లి కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. గణపురంలోని కోటగుళ్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఉపవాసాలు, జాగరణలో భక్తులు..**

చిన్న, పెద్ద ఆలయాలన్నీ విద్యుత్ దీపాల వెలుగులతో కళకళలాడాయి. మహిళలు, యువతులు భక్తితో దీపాలు వెలిగించి, ఉపవాస దీక్షలు చేపట్టారు. రాత్రంతా జరిగే లింగోద్భవ కాల పూజలు, జాగరణ కార్యక్రమాల కోసం ఆలయాల వద్ద నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

**శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్దారం గ్రామంలో గల శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, నియోజకవర్గ అభివృద్ధి సర్వాంగ సౌభాగ్యాల కోసం పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలుగా నిలిచి, సమాజంలో సత్సంస్కారాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**శివాలయాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే..**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గంలోని పర్లపల్లి శ్రీ శివ చెన్నకేశవ స్వామిని, పెద్దకోమటిపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకుని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కమనీయం...

## రామలింగేశ్వర స్వామి కళ్యాణం

రెండు ఎల్ఈడి ఏర్పాటు చేస్తే వాటి ముందు కుర్చుందం అంటే స్థలం లేనంత భక్తులు తాకిడి వుంది.జాగరలకు భక్తుల తాకిడి ఒకసారిగా తీవ్రం గా పెరిగింది. అనంతరం భక్తులు కళ్యాణం తిలకించి తిరుగు ప్రయాణం అయ్యారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క,అదనపు కలెక్టర్ సంపత్, ఎండోమెంట్ సీఐ ,ఈవో శ్రీనివాస్, ఎమ్మార్వో గిరిబాబు,ఎంపీడీవో రాజు, పురోహితులు హరీష్ శర్మ,ఉమా శంకర్,మటం రాజేష్,పోలీసు అధికారులు సిఐ సురేష్, సీఐ శంకర్, వెంకటాపూర్ మండల ఎస్సై చల్ల తీష్,రెవెన్యూ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**సారంగాపూర్, ఫిబ్రవరి15(జనం సాక్షి)** : మండలం అడెల్లి తండా కి చెందిన ఆడే రితేష్ (16) గడ్డి మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడు. పోలీసులు వివరాల ప్రకారం అతని తల్లితండ్రులు గత పది సంవత్సరాల క్రితం కుటుంబంలో గొడవలు వచ్చి విడిగా వుంటున్నారు.రితేష్ అతని చెల్లెల్లు తండ్రి కేశవ్ వద్దనే అడెల్లి తండాలో ఉంటు న్నారు. శనివారం రోజున సాయంత్రం రితేష్ ఇంటి వద్ద ఉన్న వాళ్ళ తాత కారును నడపడానికి తీయగా తాత,నానమ్మ వద్దని మందలించడంతో మనస్తాపానికి గురై గడ్డి మందు సేవించడంతో రాత్రి నిర్మల్ ఆసుపత్రి కి తీసు కెళ్లి మెరుగైన చికిత్స కోసం నిజమా బాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు.

# మహా శివరాత్రి ఏర్పాట్లపై భక్తుల అసహనం

**ములుగు/వెంకటాపూర్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** ములుగు జిల్లా లో యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలంలోని పాలంపేట దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తులు అసహనం వ్యక్తం చేశారు.గుడి ముందు వేసిన స్టేజ్ కి కనీస హంగులు లేవని,చూడటానికి ఏదో సింపుల్ గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కనీసం మీద టెంట్ లాంటిది వేసిన బాగుండు అనే విధంగా భక్తులు వాపోయారు.కొబ్బరి కాయ కొట్టే శివాలయం వద్ద కొబ్బరి కాయ కొడితే 20 రూ.లు చొప్పున భక్తుల దగ్గర నుంచి దక్షిణ రూపం లో తీసుకుంటున్నారు. రామప్ప దేవాలయం దగ్గర టెండర్ ద్వారా ఏర్పాటు చేసిన కొబ్బరి కాయల టెండర్ యజమాని కొబ్బరి కాయ ను 50రూ.ల చొప్పున అమ్ముతున్నారు అని భక్తులు తెలిపారు.రామప్ప దేవాలయం కు జాగారం కు వస్తె ఏర్పాట్లు పెద్దగా లేవని భక్తులు తేల్చి చెప్తున్నారు....



# రామప్ప దేవాలయం లో మెరుగైన వైద్య సేవలు

- మహా శివరాత్రి ఒక రోజున 289 మందికి ఓపి చూసిన డాక్టర్లు....

**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి15(జనం సాక్షి):** మహాశివరాత్రి సందర్భంగా రామప్పలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు రోజులు మహాశివరాత్రి సందర్భం గా రామప్ప కి వచ్చే భక్తుల కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.శ్రీకాంత్ తెలిపారు.ఈ శిబిరం 24 గంటలు నిర్వహించే విధంగా, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ఉదయము, సాయంత్రము వేళల్లో పనిచేసే టట్లు,షిఫ్ట్ ఏర్పాటుచేసి, రామప్ప కు వచ్చే భక్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఆదివారం రోజున 289 మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు.ఇందులో మొత్తం 278 కి గాయాలు 13 మంది,జ్వరం 10 మంది,నొప్పులు 06,వాంతులు 04 మిగిలిన వారు సాధారణ చెకప్ చేసుకొని మందులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ శ్రీకాంత్, డా. రిషిత,డా. చందన,సి హెచ్ ఓ శ్రీనివాస్, పిహెచ్ఎన్ శోభ,ఎఎన్ఎం లు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# హర హర మహాదేవ... శంభో శంకర..

దేవాలయం, కిలా వరంగల్ లోని శంభునిగుడి, కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, రంగసాయిపేటలోని భవాని శంకర్ దేవాలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయం, మట్టవాడలోని భోగేశ్వర దేవాలయం, కరీమాబాదులోని బొమ్మల గుడి, రామన్నపేట బట్టల బజార్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, దుర్గేశ్వర స్వామి దేవాలయం, కోటిలింగాల దేవాలయం, ఉరుసు బొడ్రాయి వద్ద గల శివాంజనేయ స్వామి దేవాలయం, శివనగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం మొదలైన దేవాలయాలతో పాటు జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు బారులు తీరి తమ భక్తిశ్రద్ధలను ప్రదర్శించారు. గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి స్వామివారిని దర్శించుకుని శివరాత్రి సందర్భంగా తమ ఉపవాసాలను జాగరణను కొనసాగించారు. శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండుగగా తిలకించారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ నగరంలోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు శివరాత్రి సందర్భంగా ఆలయాలకు వస్తూ పోతూ ఉండడంతో ఆయా ప్రాంతాల్లోని ఆలయాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు అదేవిధంగా భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు భారీగా నిర్వహించారు.

# యువత నీ దారి ఎటువైపు?

సమస్యలకు కారణం అవుతున్నారు. ఈ సమస్య నిజంగా సమాజంలో పెద్ద సమస్యగా మారింది. ఆడపిల్లల సంఖ్య తక్కువ ఉండడం వల్ల మగ పిల్లలకు పెళ్లి కావడం కష్టంగా మారుతుంది. ఇది ఒక సామాజిక సమస్యగా మారి దీనికి పరిష్కారం కనుక్కోవడం తప్పనిసరి అవసరం.

**ఆడపిల్లల పట్ల వివక్ష ను తొలగించాలి**

ఆడపిల్లల చంపడం బ్రూణ అత్య చేయడం ఆపాలి. పిల్లలను పెంచడానికి ఇష్టపడాలి. ఈ సమస్యను పరిష్కారం కనుక్కోవడానికి సమాజంలో ఆడపిల్లల పట్ల అవగాహన పెంచడం వారి హక్కులను కాపాడడం వారికి సమాన అవకాశాలు కల్పించిన అవసరం ప్రభుత్వం కూడా ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోవడానికి చర్యలు తీసుకోవాలి. ఆడపిల్ల సంఖ్యను పెంచడానికి వారికి విద్య ఆరోగ్యం మరియు భద్రత కల్పించడానికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి.

# కమనీయం.. శివ పార్వతుల కళ్యాణం...

దంపతులం దరికి ఆలయ సిబ్బంది కంకణాలను పట్టు వస్త్రాలను సిబ్బంది కంకణాలు స్వామివారి పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. శివ పార్వతుల కళ్యాణం సుమారు రెండు గంటల పాటు నిరంతరంగా కొసాగింది. వివిధ జిల్లాల నుండి భక్తులు తరలివ చ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులారా తిలకించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య.. ఈవో లక్ష్మీప్రసన్న, సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సై పవన్కుమార్, ఆలయ సిబ్బంది వెంకటయ్య, పూజారులు డీవీ.అర్ శర్మ. దేవగిరి అనిల్ శర్మ, నాగరాజు. దేవగిరి శ్యామ్ పాల్గొన్నారు.

# రాజన్న గుట్ట శివాలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు.

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 15(జనంసాక్షి) :** కాకతీయుల కాలం నాటి ప్రాచీన క్షేత్రంగా పేరుగాంచిన "రెండవ వేములవాడ"గా ప్రసిద్ధి చెందిన రాజన్న గుట్ట శివాలయంలో నేడు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలం లోని శాపల్లి గ్రామ పరిధిలో కొలువై ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం పవిత్ర క్షేత్రంగా భక్తుల విశ్వాసాన్ని పొందింది. స్థానికుల ప్రకారం సుమారు క్రీస్తుశకం 1300 ప్రాంతంలో కాకతీయుల కాలానికి చెందిన రాజు కాకతీయ ప్రతాపరుద్రుడు ఆధ్వర్యంలో ఈ ఆలయం నిర్మితమైందని చెబుతున్నారు. అడవి మార్గంలో కొండపై, అభయారణ్య పరిసరాల్లో గుట్ట శిఖరంపై ప్రతిష్ఠించబడిన శివలింగం భక్తులకు దర్శనమిస్తుంది. కోరికలు తీర్చే మహాదేవుడిగా ప్రసిద్ధి చెందిన స్వామివారిని దర్శించుకునేందుకు మహాశివరాత్రి సందర్భంగా అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.